www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 8 ఫిబ్రవరి 2024

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

## సర్పంచులు అసెంబ్లీ ముట్టడి విజయవంతం

ప్రజాశక్తి - అంబాజీపేట

ఏపి పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం పిలుపు మేరకు చలో అసెంబ్లీ ముట్టడి విజయవంతమైందని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సర్పంచుల సమాఖ్య అధ్యక్షురాలు నాగాబత్తుల శాంతకుమారి సుబ్బారావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఆమె ధన్యవాదాలు తెలిపారు. జగన్ ప్రభుత్వం ఎన్ని ఆడ్డంకులు సృష్టించినా సర్పంచుల స్ఫూర్తి ముందు అవి నిలవ లేవన్నారు. ముట్టడి కార్యక్రమం మొదలైనదని మొదలు ముందు జగన్ ప్రభుత్వానికి సర్పంచుల తడాఖా చూపిస్తామన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ చరిత్రలో ఇంతవరకు అసెంబ్లీ గేటు వద్దకు వెళ్లి నిరసన తెలియజేసిన మొట్టమొదటి సంఘం సర్పంచుల సంఘం అన్నారు. 3.5 కోట్ల మంది గ్రామీణ ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు రాజీలేని పోరాటం చేస్తామనిహెచ్చరించారు.

# ఈసారీ నిరాశే...

- కాటన్ బ్యారేజీ ఆధునికీకరణ హుళక్కే
- వినపడని కోనసీమ రైలు కూత
- బడ్జెట్‌లో జిల్లాకు దక్కని ప్రాధాన్యత

ప్రజాశక్తి - కాకినాడ, రాజమహేంద్రవరం ప్రతినిధులు

ఆర్థిక మంత్రి బుగ్గన ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ మరోసారి జిల్లా వాసులను నిరాశపరిచింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు అధిక ప్రాధాన్యత ఉంటుందని భావించారు. ముఖ్యంగా పెండింగ్ ప్రాజెక్టులు గాని, ఇరిగేషన్ రంగానికి గాని ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వలేదు. కోనసీమ రైల్వే లైన్‌కు రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించాల్సి ఉంది. ఈ సారి ఈ ప్రాజెక్టుకు నిధుల మాట ఎత్తలేదు. పర్యాటక, పారిశ్రామిక అభివృద్ధిపైనా సారీ అనేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తునే రాష్ట్ర స్థూల ఉత్పత్తి రేటులో పురోగమనం, పంటల బీమా పథకాన్ని రైతులందరికీ వర్తింపజేయడాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనతగా చెప్పుకొన్నారు. గత కేటాయింపులకు సంబంధించి ఈ బడ్జెట్ లో నిధుల వినియోగం ఊసెత్తలేదు. గత బడ్జెట్ లో ఉప్పాడ హార్బర్ పనులకు నిధులను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. కాని ఈ ప్రాజెక్టుకి ఇప్పటి వరకూ 40 శాతం నిధులనే కేటాయించగా ఈ బడ్జెట్ లో మిగిలిన నిధుల ఊసే ప్రస్తావన రాలేదు.

కోటిపల్లి - నర్సాపురం రైల్వే లైను పూర్తి కావడం కోసం కోనసీమ ప్రజానీకం 22 ఏళ్లుగా ఎదురు చూస్తోంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దఫదఫాలుగా రైల్వే బడ్జెట్ లో మొత్తం రూ.1,100 కోట్లు కేటాయించింది. మొత్తం నిర్మాణ వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం వాటా ఇవ్వాల్సి ఉంది. ఈ నాలుగేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం తన వాటాకు సంబంధించిన నిధులు కేటాయింపు చేయని కారణంగా నిర్మాణ పనులు నిలిచిపోయాయి. సుమారు రూ.350 కోట్లు రాష్ట్ర వాటా ఇవ్వాల్సి ఉంది. అయితే అనేక వినతులు ఇవ్వగా 55 కిలోమీటర్ల పొడవునా ఉన్న ఈ లైన్ కు భూ సేకరణ చేస్తామని అందుకు అయ్యే ఖర్చును భరిస్తామని ప్రభుత్వం రైల్వేకు గతంలోనే తెలిపింది. ప్రస్తుతం భూ సేకరణ నత్తనడకన జరుగుతోందని కోనసీమ వాసులు చెబుతున్నారు. భూ సేకరణ నిధుల కేటాయింపుపై గతంలో ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు కొనసాగింపుగా ఈ బడ్జెట్ లో నిధుల మాట ఎత్తలేదు.

**ఎక్కడి సమస్యలు అక్కడే**

విశాఖ-కాకినాడ మధ్య పెట్రో రసాయనాల పెట్టుబడుల కేంద్రం వస్తుందని కాకినాడ జిల్లా వాసులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నారు. కాకినాడ సెజ్‌లో నేటికీ పరిశ్రమల జాడ కనిపించడం లేదు. జిల్లా వాసుల దాహార్తిని తీర్చేందుకు శాశ్వత పరిష్కారం చూపే జల్ జీవన్ మిషన్ పనులకు గత బడ్జెట్ లో నిధులను కేటాయించినా పనులు నాటి నుంచి ఒక్క అడుగు ముందుకు పడలేదు. జిల్లాలో పలు రహదారుల పనులకు భారీగా సొమ్ములు కేటాయించాల్సి ఉంది. గతంలో నిధులను కేటాయించామని ప్రభుత్వం చెప్పిన నాటి నుంచి ఇప్పటివరకు రహదారుల పరిస్థితి అధ్వాన్నంగానే ఉంది. కాకినాడలో విడుదలయ్యే 50 మిలియన్ లీటర్ల వ్యర్థ జలాలను శుద్ధి చేసేందుకు గతంలో రూ.10 కోట్లు వెచ్చించారు. కానీ నేటికీ నిధులను కేటాయించక పనులు ప్రారంభం కాలేదు. కాకినాడలో సైన్స్ సెంటర్, గోదావరి కళాక్షేత్రం, స్టేడియంలను ఇటీవల హడావుడిగా ప్రారంభించినా ఇంకా బిల్లులు పెండింగులోనే ఉన్నాయని కాంట్రాక్టర్లు గగ్గోలు పెడుతున్నారు.



**రైతుల ఆశలు ఆవిరి**

రైతుల కోసం రూ.33,300 కోట్లు ఖర్చు చేసినట్లు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో అత్యంత కీలకమైన ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ గేట్ల ఆధునికీకరణకు చేతులెత్తేసింది. గతేడాది రూ.61 కోట్లు కేటాయించిన విషయం విదితమే. అయితే నిధులు కొరత వల్ల ఈ పనులు నేటికీ ప్రారంభం కాలేదు. బ్యారేజ్‌పై రోడ్డు మరమ్మతులు సైతం చేపట్టకపోవడంతో వాహన చోదకులకు ఇబ్బందులు తప్పలేదు. తాజా బడ్జెట్‌లోనూ నిధుల కేటాయింపు లేదు. దాదాపు 10 లక్షల ఎకరాలకు బ్యారేజీ నుంచి సాగునీటిని అందిస్తున్నారు. కీలకమైన గేట్ల ఆధునికీకరణను విస్మరించడంతో ఉమ్మడి జిల్లా వాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఏటా నిర్వహించాల్సిన కాల్వల పూడికతీత పనులు చేపట్టకపోవడంతో గోదావరి వరదలు, అకాల వర్షాలకు రైతులకు పంట నష్టం తప్పడంలేదు. గోదావరిలో ఇసుక పూడిక తీత పనులు చేయడానికి గతంలో టెండర్లు పిలిచారు. కాని బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. జాతీయ నదీ పరిరక్షణ ప్రణాళిక (ఎన్ఆర్‌సిపి) కింద 'గోదావరి నది కాలుష్య నివారణ, పరిరక్షణ' ప్రాజెక్ట్ కోసం కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ 2022లో రూ.88.43 కోట్లు మంజూరు చేసింది. ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.416 కోట్లుగా అంచనా వేశారు. కాని కేంద్రం రూ.88.43 కోట్లు మాత్రమే మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు పనులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో సంయుక్తంగా చేపట్టాలి. రాష్ట్ర వాటా నేటికీ కేటాయించలేదు. పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి కల్పన ఊసే ఎత్తలేదు. పోలవరం నిర్వాసితులకు ఎకరాకు రూ.5 లక్షల చొప్పున పరిహారం, అలాగే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రూ.6.50 లక్షలు బదులు రూ.10 లక్షల ఇస్తామని ముఖ్యమంత్రి జగన్ గతంలో హామీ ఇచ్చిన ఈ బడ్జెట్‌లోనూ స్పష్టమైన హామీ ఇచ్చిన దాఖలాలు లేవు. సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా విస్మరించడంతో జిల్లా రైతాంగం తీవ్ర అసహనం వ్యక్తం చేస్తుంది. యువతకు ఉపాధి కల్పించే రంగాన్ని విస్మరించారు. స్వయం ఆదాయంపై అంకెల గారడీ వినిపించారు. ఇళ్ల నిర్మాణానికి కేటాయింపులు సాధారణంగానే ఉన్నాయి. ప్రభుత్వం ఇస్తున్న అరకొర సొమ్ములు లబ్ధిదారులు కనీసం పునాదులు కట్టుకోవడానికి కూడా సరిపోని పరిస్థితులు ఉన్నాయి. ఈ బడ్జెట్ లోనైనా తగిన నిధులు కేటాయిస్తారని లబ్ధిదారులు ఆశించి భంగపడ్డారు.

## అల్బెండజోల్ మాత్రల పంపిణీకి ఏర్పాట్లు

ప్రజాశక్తి-అమలాపురం

జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా అల్బెండజోల్ మాత్రల పంపిణీకి పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో దినోత్సవం పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. జిల్లావ్యాప్తంగా 3,06,833 మంది చిన్నారులను లక్ష్యంగా నిర్దేశించారని చెప్పారు. అంగన్వాడీలకు చెందినవారు 62,965 మంది కాగా పాఠశాలలో చెందినవారు 2,09,824 మంది ఉన్నారన్నారు. బడి బయట పిల్లలు 1420 నమోదు కాని పిల్లలు 1120 మంది, జిల్లావ్యాప్తంగా పాఠశాలలు 88 జూనియర్ కళాశాలలో 27 డిగ్రీ కళాశాలలో 1750 అంగన్వాడీ కేంద్రాల్లో ఈ టార్గెట్ పిల్లలు ఉన్నారన్నారు. ఆల్బెండజోల్ మాత్రలను ఇప్పటికే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించినట్టు చెప్పారు. ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలోని పాఠశాలలకు మాత్రమే తరలించి యాప్‌లో నమోదు చేయాలన్నారు. నులి పురుగుల వల్ల రక్త హీనత, పోషకాలు లోపం, ఆకలి మందగించడం, నీరసం, ఆందోళన, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. ఆల్బెండజోల్ మాత్ర వేయడం ద్వారా రక్త హీనత నివారణ, పోషకాలు గ్రహిస్తారన్నారు. తద్వారా చదువు పట్ల ఏకాగ్రత పెరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఆరు నెలలకు ఒకసారి నిర్వహించే ఈ మాత్రల పంపిణీ ద్వారా ప్రతి విద్యార్థికీ అందజేయాలని, 9వ తేదీన మాత్రలు తీసుకొని వివిధ కారణాల మూలంగా మిగిలిన పిల్లలకు 16న విధిగా అందించాలని ఆమె స్పష్టం చేశారు. ఒకటి నుండి రెండేళ్ల వయసు గల వారికి ఆల్బెండజోల్ సగం మాత్రను, రెండు నుండి 19 ఏళ్ల వయసు గల వారికి ఒక మాత్రను అందించి భోజనం అనంతరం మాత్రలు మింగించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, డిఎఒ ఎం.కమల కుమారి, సాంఘిక సంక్షేమ సాధికార అధికారి పి.జ్యోతిలక్ష్మి దేవి, జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ వై.సాంబమూర్తి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని సిహెచ్‌వి.భరతలక్ష్మి, ప్రాంతీయ ఆస్పత్రి సూపరింటెండెంట్ శంకర్రావు, కో ఆర్డినేటర్ జాన్ లెవ్వి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న జెసి నుపూర్ అజయ్

## గురుకులం ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-రాజోలు

అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. జూనియర్ ఇంటర్మీడియెట్ ప్రవేశాలకు 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షకు హాజరవుతున్నవారు 31-08-2024 నాటికి 17 ఏళ్లు దాటకూడదు. గురుకులం, సాంఘిక సంక్షేమ వసతి కేంద్రాల్లో చదువుతున్న విద్యార్థులకు ఏడాది పాటు సడలింపు ఉంటుంది. ఐదో తరగతిలో ప్రవేశానికి ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు 0109-2011 నుంచి 31-08-2015 మధ్య జన్మించి ఉండాలి. ఇంటర్‌కు 10వ తరగతి ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో చదువుతూ ఉండాలి. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెల 23వ తేదీలోగా https://apbragcet.apcfss.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని గోడి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.శ్రీనివాస్ తెలిపారు. గురుకులాల్లో నాణ్యమైన విద్యనందిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఉచిత వసతితో పాటు దుస్తులు, పుస్తకాలు, కాస్మెటిక్స్‌తో పాటు భోజనం అందిస్తున్నామని, ఆయన తెలిపారు.

## 'ప్రజా నిధి' కోసం ప్రజలకు సిపిఎం విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమలాపురం

ఎన్నికల సమయంలో ప్రజల నుంచి నిధి వసూలు చేసి సిపిఎం ప్రజల కోసమే పనిచేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు అండ్ర మాల్యాద్రి అన్నారు. బుధవారం అమలాపురం పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలు, నివాస ప్రాంతాల్లో సిపిఎం ప్రజానిధి క్యాంపైన్ ప్రారంబించారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ సిపిఎం ప్రజల పార్టీ అని, పార్టీని నడిపించాల్సినది, ఆదరించాల్సినది సామాన్య ప్రజలే అన్నారు. మన కష్టాల్లో పాలు పంచుకునే పార్టీకి మన కష్టార్జితంలో ఒక చిన్న మొత్తాన్ని విరాళంగా ఇస్తే అదే కొండంత శక్తిగా మారుతుంది. సామాజిక మార్పుకి బాటలు వేస్తుందని అన్నారు. నిత్యం సామాన్య ప్రజల బాగు కోసం, రాష్ట్రాభివద్ధి కోసం నిజాయితీగా, నిస్వార్థంగా పాటుపడుతున్న పార్టీ సిపిఎం అన్నారు. ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య ఆనాడు వేసిన బాటలో ముందుకు సాగుతూ సమాజంలో పేదరికం పోయి, కష్టజీవి సుఖ శాంతులతో జీవించాలని, రాష్ట్రం అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని పార్టీ నిత్యం కృషి చేస్తోందన్నారు. సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడారు. జిల్లాలో నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎంకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్, టి.నాగ వరలక్ష్మి, బి.శ్రీను, విత్తనాల రాంబాబు, శంకర్, సత్తిబాబు పాల్గొన్నారు.

విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

## మద్యం షాప్ తరలింపునకు హామీ

ప్రజాశక్తి-అమలాపురం

పట్టణంలోని శ్రీరామపురంలోని బ్రాందీ షాపును ఫిబ్రవరి 15వ తేదీ లోపు వేరే ప్రాంతానికి తరలిస్తామని లిక్కర్ డిపో మేనేజర్ డిఎస్.రావు హామీ ఇచ్చారు. ఇప్పటికే షాప్ యజమానితో లీజు ఒప్పందం పూర్తి అయిందని యజమాని సంసాని గంగాధర్ మద్యం షాప్ ఖాళీ చేయమని మూడు నెలలు నుండి ఒత్తిడి చేస్తున్నారని చుట్టూ ప్రక్కల ప్రాంతాల వారికి ఇబ్బందిగా ఉందని యజమాని ఒత్తిడి చేస్తున్నారని డిఎం తెలిపారు. మద్యం షాప్ వేరేచోటకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. తరలింపునకు సంబంధించి ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందని ఆయన తెలిపారు. దీనిపై స్థానికులు ఆందోళన చెందవలసిన పనిలేదన్నారు. త్వరలోనే ఈ సమస్యకు పరిస్కారం లభిస్తుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అమలాపురం పట్టణ సిఐ క్రిష్టఫర్, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తల నిర్బంధం దారుణం

**తమ డిమాండ్ల సాధన కోసం ఆశా వర్కర్ల చలో విజయవాడ కార్యక్రమాన్ని బుధవారం పోలీసులు అడ్డుకోవడంతో ఆశా వర్కర్లు పలుచోట్ల పోలీసు స్టేషన్ల వద్దే నిరసన చేపట్టారు.**

ప్రజాశక్తి-యంత్రాంగం

**రామచంద్రపురం** కె.గంగవరం పోలీస్ స్టేషన్ వద్ద ఆశా వర్కర్లు నిరసన చేపట్టారు. ప్రభుత్వ నిర్బంధంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం విజయవాడకు తరలి వెళుతున్న ఆశా వర్కర్లను పోలీసులు అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనతో వారంతా స్టేషన్ ముందు కూర్చుని నిరసన తెలిపారు. తమ డిమాండ్లు నెరవేర్చే వరకూ నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులను ఖండించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం పిలుపునిచ్చారు. న్యాయమైన డిమాండ్స్‌పై ఆశా వర్కర్లు చలో విజయవాడ కార్యక్రమానికి సిద్ధమవుతుండగా 6వ తేదీ నుంచి అరెస్ట్ లు చేయడం చాలా అన్యాయం అన్నారు. 6 తారీఖున నోటీసులు ఇచ్చారని. 7న డ్యూటీలో ఉన్న ఆశాలను అరెస్ట్ చేసి స్టేషన్ తీసుకురావడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. **మండపేట** ఆశా కార్యకర్తల గృహ నిర్బంధం, అరెస్టులు హేయమైన చర్యని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ఇప్పటికే పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల ఆరో తారీకు నుండి ఆశా కార్యకర్తలను పోలీసులు అరెస్టులు చేస్తున్నారన్నారు. అనారోగ్యంగా ఉన్న కార్యకర్తలను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి కూర్చోబెట్టడం, వాళ్లు రాకపోతే కుటుంబ సభ్యులు తీసుకెళ్లడం చేస్తున్నారని చెప్పారు. సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం ఈ విధానంలో వ్యవహరిస్తుండడం పద్ధతి కాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా గృహనిర్బంధాలు, అక్రమ అరెస్టులు ఆపేయాలని డిమాండ్ చేశారు. **కాట్రేనికోన** నేడు చలో విజయవాడ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఆశా కార్యకర్తలను గృహనిర్బంధం, అక్రమ అరెస్టులు చేయడం వంటివి హేయమైన చర్యలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ఇప్పటికే పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. ఇప్పటికైనా గృహనిర్బంధాలు, అక్రమ అరెస్టులు ఆపేయాలని, ఆశా కార్యకర్తల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. **అయినవిల్లి** మండలంలోని వీరవల్లిపాలెం పిహెచ్‌సి సబ్ సెంటర్‌లో ఆశా వర్కర్ల సమావేశానికి ఎస్‌ఐ బి.రాజేష్ కుమార్ హాజరై వర్కర్లతో మాట్లాడారు. విజయవాడలో చలో అసెంబ్లీ కార్యక్రమానికి ప్రభుత్వ అనుమతి లేదని చెప్పారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నడుచుకోవాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు ఉంటాయని చెప్పారు.

మండపేటలో..

కె.గంగవరంలో..

ఆలమూరులో..

అంబాజీపేటలో కల్యాణ మండపంలో పోలీసులు నిర్బంధించిన ఆశా వర్కర్లు

**అంబాజీపేట** 50 మంది ఆశా వర్కర్లను పెదవీధి కళ్యాణ మండలంలో నిర్బందించడం హేయమైన చర్య అని జిల్లా ఆశా వర్కర్స్ నాయకురాలు ఎస్తేరు రాణి అన్నారు. అంబాజీపేట పెదవీధి కళ్యాణ మండపంలో ఈ నెల 6 తేదీ నుంచి వర్కర్లను పోలీసులు అరెస్టు చేసి నిర్బందిస్తున్నారన్నారు. ఈ నిర్బంధంలో మండల అధ్యక్షురాలు ఇ.మేరీ ప్రమీల, ఎన్.వరలక్ష్మి, పి.స్వరూపరాణి, సుజాత ఉన్నారు. **ఉప్పలగుప్తం** ఆశా కార్యకర్తలను పోలీసులు నిర్బంధించారు. అమలాపురం రూరల్ సిఐ, పి.వీరబాబు ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ కెవన్ జోషి, పోలీసు సిబ్బంది ఆశా కార్యకర్తలను అదుపులోకి తీసుకుని స్థానిక పోలిస్టేషన్‌లో నిర్బంధించి అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా అడ్డుకున్నారు. **ఆలమూరు** పోలీస్ స్టేషన్ వద్ద ఆశ వర్కర్ల నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం విజయవాడకు తరలి వెళుతున్న ఆశా వర్కర్లను పోలీసులు అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. **కపిలేశ్వరపురం** విజయవాడ వెళ్లకుండా ఆశా కార్యకర్తలను అదుపులోకి తీసుకొని అంగర పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. గ్రామాల్లో సేవలందించే ఆశా కార్యకర్తలను అంగర పోలీస్ స్టేషన్ లో ఉదయం నుంచి సాయంకాలం వరకు నిర్బంధించడంతో వారు ఆందోళన కార్యక్రమంలో పాల్గొనే అవకాశం పోయింది . ప్రభుత్వం ఇలాంటి చర్యలను పాల్పడడం పట్ల ఆశా వర్కర్లు అసహనం వ్యక్తం చేశారు. 30 మంది ఆశా కార్యకర్తలపై కేసు నమోదు చేసి విడిచిపెట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## కార్టూన్‘నిజం’

## రిటర్నింగ్ అధికారిగా ఎల్లారావు

ప్రజాశక్తి-మండపేట

మండపేట నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా కోనసీమ జిల్లా సివిల్ సప్లయ్ డివిఎస్.ఎల్లారావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో త్వరలో జరిగే సాధారణ ఎన్నికలకు సంబంధించి ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రజలు, నాయకులు సహకరించాలని కోరారు.

## పురస్కార గ్రహీతకు ఘన సన్మానం

ప్రజాశక్తి - ఆలమూరు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం అందించే ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న చింతలూరు ఎఎల్‌ఎ పిల్లి శ్రీనివాస్‌ను ఎఇ వై.లక్ష్మి, టౌన్ లైన్ ఇన్స్పెక్టర్లు వాసంశెట్టి సత్యనారాయణ, రూరల్ లైన్ ఇన్స్పెక్టర్ కె.వి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ కార్యాలయ సిబ్బంది బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంటి శ్రీనివాస్, కరసాల నరసింహారాజు, సాదా సత్యనారాయణ, తోట రాయుడు, కసిరెడ్డి సురేష్, బడుగు రాజు, చెల్లాబోయిన శ్రీనివాస్, సానబోయిన సాయిబాబా, తల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రాథమిక విద్యపై కళాజాతా

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో బుధవారం ఆలమూరు శ్రమ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక విద్యపై కళాజాతా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేదార్లంక, అద్దంకివారిలంక గ్రామాల అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రజలకు అందించే సేవలు, అనుబంధ పోషణ, పూర్వ ప్రాథమిక విద్య, తదితర అంశాల పై అవగాహన కల్పించారు. గర్భిణిగా నమోదు చేసినప్పటి నుంచి ఆరేళ్ల లోపు పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పూర్వ ప్రాథమిక విద్యను కళాజాతా ద్వారా అవగాహన చేశారు. అనంతరం శ్రమ కో ఆర్డినేటర్ ఈశ్వరి మాట్లాడుతూ సన్ గ్రూప్ క్రైమ్ సిటీ బెంగుళూరు సౌజన్యంతో మండలంలో 12 అంగన్వాడీ సెంటర్లకు చిన్నారులకు సంబంధించి పరికరాలు అందించి కళాజాతాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, వీధి వెంకటరెడ్డి, నాతి గవరయ్య, ఎంపిటిసి సభ్యుడు యర్రంశెట్టి నాగేశ్వరరావు, సాకా శ్రీనివాస్ పాల్గొన్నారు.

కళాజాతాలో మాట్లాడుతున్న సర్పంచ్ వెంకటరెడ్డి

## 4వ విడత వైఎస్‌ఆర్ ఆసరాపై సమీక్ష

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల సచివాలయం వద్ద ఎంపిపి తోరాటి లక్ష్మణరావు సమక్షంలో ఎపిఎం ఎం.ధనరాజు ఆధ్వర్యంలో నాలుగో విడత వైఎస్‌ఆర్ ఆసరాకు సంబంధించి సంబరాలపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 9న చెముడులంకలో జరగనున్న మండల పరిధి గ్రామాలకు సంబంధించి స్వయం సహాయక సంఘాలకు ఆసరా అందజేస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమం జయప్రదం చేయాలని వారు కోరారు. మండల పరిధిలో 18 గ్రామాలకుగాను 4వ విడత ఆసరా పథకం ద్వారా 1654 గ్రూపులకు, 16,540 మంది సభ్యులకు, రూ.15.02 కోట్లు లబ్ధి చేకూరనుందన్నారు. దీంతో నాలుగు విడతలు మొత్తం కలిపి రూ.60.08 కోట్లు లబ్ధి చేకూరనుందన్నారు. నాలుగు విడతలకు గాను ఇప్పటికే మూడు విడతలు అందజేసినట్లు తెలిపారు. వైసిపి నాయకులు జాంపోలు మాణిక్యం, వాసన రాజు, తోరాటి నారాయణ స్వామి, విఒఎలు నాగలక్ష్మి, ధనలక్ష్మి, వరలక్ష్మి, పార్వతి, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎపిఎం ధనరాజు

## నేరాలు ఘోరాలు

### గాయపడిన యువకుడు మృతి

ప్రజాశక్తి-మండపేట

ప్రమాదవశాత్తు కాలుజారి మండలంలోని ఏడిద గ్రామానికి చెందిన యువకుడు మృతి చెందాడు. బుధవారం రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏడిద గ్రామానికి చెందిన సిద్దంశెట్టి రవి (27) తాపేశ్వరంలోని రైస్ మిల్లులో కూలీగా పనిచేస్తున్నాడు. మంగళవారం ఉదయం రైస్ మిల్లో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు జారి పడడంతో తలకు బలమైన గాయమైంది. అతడిని స్థానికులు రాజమహేంద్రవరం ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్ఐ చైతన్యకుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని స్థానిక పాదగయ కూడలి వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. యు కొత్తపల్లి మండలం కొత్త మూలపేటకు చెందిన భార్యాభర్తలు సిహెచ్ నాగేశ్వరరావు, అవధ్ది ద్విచక్ర వాహనంపై కాకినాడ నుంచి స్వగ్రామానికి వస్తుండగా పాదగయ జంక్షన్ వద్ద మలుపు తిరిగే క్రమంలో వీరిని ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అవధ్ది (35) అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### మండపేట తహశీల్దార్‌గా సురేష్ బాబు

ప్రజాశక్తి-మండపేట

తహశీల్దారు సురేష్‌బాబు

మండపేట తహశీల్దార్‌గా సురేష్‌బాబు బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఆయన ఇక్కడికి వచ్చారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ సూపరింటెండెంట్‌గా పని చేస్తూ బదిలీపై వచ్చారు. గత 2019 ఎన్నికల్లో రామచంద్రపురం తహశీల్దార్‌గా ఆయన పని చేశారు. మండలంలోని గ్రామాల్లో పర్యటించి ఇక్కడి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. డిప్యూటీ తహశీల్దార్ పద్మ, ఆర్ఐ కంఠంశెట్టి గౌరీ దేవి, వీఆర్ఓలు ఆయనకు అభినందనలు తెలిపారు.

### 9న జెవివి సైన్స్ కళాయాత్ర

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్రవ్యాప్తంగా శాస్త్రీయ దక్పథ ప్రచారంలో భాగంగా జన విజ్ఞాన వేదిక ప్రజా సైన్స్ కళాయాత్ర నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 9న స్థానిక గడియారస్తంభం సెంటర్ వద్ద మధ్యాహ్నం 3 గంటలకు కళాజాత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జెవివి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఇఆర్.సుబ్రహ్మణ్యం, ఎండి.ఖాజా మొహిద్దీన్ తెలియజేశారు. సైన్స్ నృత్యరూపాలు, పాటలు, నాటికలు, మేజిక్స్ ద్వారా సైన్స్ ప్రచారం జరుగుతోందన్నారు. ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

### అసెంబ్లీ సీటుపై టిడిపి అభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి-కాట్రేనికోన

ముమ్మిడివరం అసెంబ్లీ సీటు ఎవరికోననే మల్లగుల్లాల నేపథ్యంలో టిడిపి అధిష్టానం నియోజకవర్గ ప్రజా అభిప్రాయ సేకరణ నిర్వహిస్తోంది. ముమ్మిడివరం సీటు తమదంటే తమదంటూ టిడిపి, జనసేన పార్టీలు పట్టుబడుతున్న తరుణంలో ప్రజాభిప్రాయ సేకరణకు ప్రాధాన్యత సంతరించుకుంది. బుధవారం ఉదయం 7317170279 నంబర్ నుంచి చంద్రబాబు వాయిస్‌తో అభిప్రాయ సేకరణ చేసారు. దాట్ల బుచ్చిబాబు అయితే 1, నోటా అయితే 2 నొక్కండి అని ఐవిఆర్ఎస్ కాల్ రావడంతో దాన్ని అనుసరించి ప్రజలు తమ అభిప్రాయం తెలిపారు.

### ముద్రగడను కలిసిన ఆర్యవైశ్య నేతలు

ప్రజాశక్తి-అమలాపురం

మాజీ మంత్రి రాష్ట్ర కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభంను బుధవారం అమలాపురం ఆర్యవైశ్య మాజీ అధ్యక్షులు పలువురు ప్రధాన కార్యదర్శి యెండూరి నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు ప్రముఖ అడ్వకేట్ సంబారి మూర్తి, వీరితోపాటు రాష్ట్ర కాపు నాయకులు కల్వకొలను తాతాజీ ఉన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై వీరు విశ్లేషించినట్టు తెలిసింది.

### మండపేట ఎంపిడిఓగా శ్రీదేవి

ప్రజాశక్తి-మండపేట

ఎంపిడిఒ కె.శ్రీదేవి

మండపేట ఎంపిడిఓగా కె.శ్రీదేవి బుధవారం బాధ్యతలు చేపట్టారు. తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం ఎంపిడిఓగా పని చేస్తూ ఆమె సాధారణ ఎన్నికల్లో భాగంగా బదిలీపై వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ ఇన్‌ఛార్జి ఎంపిడిఓగా రాయవరం మండల ఇఒపిఆర్డీ ఐదం రాజు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## త్యాగానికి ప్రతిరూపం మాత రమాబాయి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

అనాతవరంలో సభలో మాట్లాడుతున్న డాక్టర్ కోమలి

మాత రమాబాయ్ జీవితం త్యాగానికి ప్రతిరూపమని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎం.ఋషి పేర్కొన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ కన్వెన్షన్ హాల్లో బుధవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ సతీమణి రమాబాయ్ 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్పిఐ సీనియర్ నాయకుడు చికురుమిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యాన జరిగిన ఈ వేడుకల్లో భాగంగా తొలుత అంబేద్కర్, ఆయన సతీమణి రమాబాయ్ చిత్రపటాలకు ఎస్ఎం.ఋషి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే అంబేద్కర్ భార్యగా, మహిళగా, నలుగురు బిడ్డల తల్లిగా ఆమె కుటుంబ జీవనాన్ని గడిపిన విధానమే నేడు నిమ్న కులాలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు అనుభవిస్తున్న స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలకు ప్రతీక అన్నారు. ప్రముఖ సామాజిక కార్యకర్త, మార్పు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మాకా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మాత రమాబాయ్ కడుపున పుట్టిన ఒక్కొక్క బిడ్డ అనారోగ్యం పాలై మరణిస్తుంటే, కడుపు కోతను దిగమింగుకుని అంబేద్కర్ విదేశీ విద్య ఆగిపోకూడదనే దృఢ సంకల్పంతో ఒకపూట తిండి మానివేసి, పిడకలు చేసి ఆ డబ్బు విదేశాల్లో అంబేద్కర్‌కు పంపేవారని తెలిపారు. ఆమె త్యాగ ఫలితమే నేడు కోట్లాది మంది అనుభవిస్తున్న స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దడాల రామకృష్ణ, బళ్ల సత్యనారాయణ, డాక్టర్ పుల్లేపు వెంకటేశ్వర రావు, జి.జ్ఞాన ప్రకాష్, మట్టా సిద్ధార్థ గౌతమ్, చికురుమిల్లి చిరంజీవి, పి.సుధీర్, డి.అంజనేయులు, ఎస్.పృథ్వీరాజ్, పి.నరసింహమూర్తి, రేవు శ్రీను, కలగట రమణ, నేలపూడి రాధాకృష్ణ, పాము అంబేద్కర్, ఎం.ఆశీర్వాదం, నల్లా సూర్యప్రకాష్, గిడ్డి ప్రసాద్ పాల్గొన్నారు. అనాతవరంలో మాత రమాబాయ్ అంబేద్కర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు పుణ్యమంతుల రజని ఆధ్వర్యాన నిర్వహించిన జయంతిలో ప్రముఖ అంబేద్కరీయులు డాక్టర్ కోమలి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అన్నంపల్లి సర్పంచ్ మట్టపర్తి సత్యనారాయణ, కాకినాడ లైఫ్‌లైన్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కె.భానుమతి సమకూర్చిన బ్లూ శారీస్, దుప్పట్లు వృద్ధులకు పంపిణీ చేశారు. ప్రముఖ అంబేద్కర్ వాది మాకా రాజేంద్ర ప్రసాద్ రచించిన మాత రమాబాయ్ దినచర్య పుస్తకాన్ని డాక్టర్ కోమలి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిరంజీవి, వడ్డి నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి జెవివి.సత్యనారాయణ పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్లతో నూతన ఆవిష్కరణలు

ప్రజాశక్తి-అమలాపురం

పోస్టర్ ఆవిష్కరిస్తున్న డిఇఒ కమల కుమారి

సైన్స్ ఫెయిర్లు నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.కమల కుమారి పేర్కొన్నారు స్థానిక బాలురు ఉన్నత పాఠశాలలో ఈ నెల 14న నిర్వహించే ఇన్‌స్పైర్ మనక్ సైన్స్ ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె కార్యక్రమం రూపకల్పనపై ముద్రించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. బుధవారం సమన్వయ కమిటీ సమావేశం బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా సైన్స్ అధికారి జివిఎస్.సుబ్రహ్మణ్యం అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో డిఇఒ కమల కుమారి మాట్లాడుతూ ఈ సైన్స్ ప్రదర్శనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి పాఠశాల నుంచి ఇప్పటికే ఎంపికైన 72 ప్రాజెక్టుల ప్రదర్శనకు తీసుకురావాలన్నారు. జిల్లా సైన్స్ అధికారి సుబ్రహ్మణ్యం మాట్లాడారు. 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎంపికైన 72 ప్రాజెక్టులకు ప్రతి విద్యార్థికి రూ.పది వేల వంతున విద్యార్థి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో జూన్ నెలలోనే జమ చేశారన్నారు. ఎంపికైన ప్రతి ప్రాజెక్టు ప్రదర్శనలో పాల్గొనే విధంగా చూడాల్సిన బాధ్యత పాఠశాలపై ఉందన్నారు. విద్యార్థి దశలోనే ఆలోచనలకు పదును పెట్టి సరికొత్త ఆవిష్కరణ లకు నాంది పలికేందుకు సైన్స్ ఫెయిర్ దోహదపడుతుందని తెలిపారు. తాము నేర్చుకున్న అంశాలకు తోడు తమ ఆలోచనలకు పదునుపెట్టి ప్రాజెక్టుల రూపంలో ప్రదర్శించాలన్నారు. నిత్య జీవనంలో ఎదురయ్యే చాలా సమస్యలకు పరిష్కారం చూపే ప్రాజెక్టులు విశేషంగా ఆకట్టుకుంటాయన్నారు విద్యార్థుల్లో శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించాల్సిన అవసరం తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులపైనా ఉందన్నారు. ప్రదర్శన విజయవంతానికి 18 కమిటీలను నియమించామన్నారు. కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించి ప్రదర్శన విజయవంతానికి తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు బివివి.సుబ్రహ్మణ్యం, డి.రమేష్ బాబు, పి.రాంబాబు, అమలాపురం జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రాజరాజేశ్వరి, హెచ్‌ఎం అసోసియేషన్ అధ్యక్షుడు విత్తనాల శ్రీనివాస్, ఎంఇఒలు జి.సూర్యప్రకాశరావు, ఎస్.దుర్గాదేవి, ఎన్.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, పెచ్చెట్టి శ్రీనివాసరావు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## నల్లముట్టె పురుగు నివారణపై అవగాహన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

నల్ల ముట్టె తెగులుపై వివరిస్తున్న శాస్త్రవేత్తలు

కొబ్బరిని ఆశించే నల్లముట్టె పురుగు నివారణపై బుధవారం సన్నవిల్లిలో అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ చిక్కం పెదబాబు అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో బెంగళూరు హార్టికల్చర్ నోడల్ అధికారి పి.శివకుమార్, అంబాజీపేట శాస్త్రవేత్తలు ఎన్‌బివి.చలపతిరావు, బివి.రమణ, ఉద్యాన శాఖ అధికారి ఎం.శైలజ లు కొబ్బరి సాగులో నల్ల ముట్టె పురుగు నివారణకు తీసుకోవాల్సిన సస్యరక్షణ పద్ధతులను రైతులకు వివరించారు. తెగులు నివారణకు చేపట్టవలసిన సస్య రక్షణ రైతులకు వివరించి కొబ్బరిలో అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఎంపిటిసి వంగా గిరిజా కుమారి, సచివాలయ కన్వీనర్ చిక్కం నాగబాబు, రైతులు చిక్కం నాయుడు, గనిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.కొత్తపల్లిలో గడపగడపకూ కాంగ్రెస్

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎన్.కొత్తపల్లి పంచాయతీ నల్లా వారి పేటలో బుధవారం గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలిశెట్టి హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కామన ప్రభాకరరావు ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలు దగా వంచన మోసం చేస్తూ పాలన సాగిస్తున్నాయని రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెప్పి కాంగ్రెస్‌ను బలపరచాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. దేశంలో రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అమలాపురం పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ మట్టా శివప్రసాద్, ఎఐసిసి కో ఆప్షన్ సభ్యులు చీకట్ల అబ్బాయి, ఎపిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు అయితాబత్తుల సుభాషిణి, మాచవరపు శివన్నారాయణ, మహమ్మద్ ఇస్మాయిల్ అరిఫ్, నిమ్మకాయల నాగేంద్ర ప్రసాద్, సభ్యులు దోనిపాటి విజయలక్ష్మి, గెడ్డం సురేష్ బాబు, వాకపల్లి రాంబాబు, వంటెద్దు బాబి, సాధనాల సత్యనారాయణ, రాయుడు వెంకటరమణ, దేవరపల్లి రాజేంద్రబాబు, రెడ్డి బాబు, రాయుడు గంగాభవాని, నిమ్మకాయల త్రిమూర్తులు, దామిశెట్టి జయ, రాక్కాల సత్యనారాయణ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ పి.గన్నవరం సీటు కోసం దరఖాస్తు

ప్రజాశక్తి -మామిడికుదురు

కాంగ్రెస్ పార్టీ తరపున పి.గన్నవరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా నగరం గ్రామానికి చెందిన నీతిపూడి బాలసత్యనారాయణమూర్తి, బత్తుల సురేష్ బాబు విజయవాడ కార్యాలయంలో బుధవారం దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అప్పన శ్రీరామకష్ణ, గెద్దం వెంకటేశ్వరరావు, వి.వెంకట దుర్గారావు పాల్గొన్నారు.

### ఆరోగ్యంపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం స్థానిక శ్రీవేంకటేశ్వరా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యాన బుధవారం ఆరోగ్యంపై అవగాహన సదస్సును నిర్వహించారు. డాక్టర్ బి.రామ అభిషేక్, డాక్టర్ కరాటం హేమవిజిత నరాల బలహీనత ఫిట్స్, తలపోటు, గుండె, కిడ్నీలను పరి రక్షించడం, డగ్స్ మద్యపానం వల్ల కుటుంబాలు నాశనం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యతపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.నరసింహ రావు, ప్రిన్సిపాల్ కె.మనోహర్, నేషనల్ అవార్డ్ గ్రహీత కరాటం ప్రవీణ్, డాక్టర్ అభిషేక్ వర్మ, ఎండి కె.శ్రావణ్ దిలీప్, యాలంగి వరప్రసాద్, బి.శ్రీనివాస్, సంసోన్, జాన్ పాల్, స్నేహిత, సూర్యకుమారి, శ్రీలక్ష్మి, వెంకటేశ్, వాణి, సత్య తదితరులు పాల్గొన్నారు.

### పార్టీల నాయకులతో ఆర్‌డిఒ సమీక్ష

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలపై ఎన్నికల అధికారి, ఆర్‌డిఒ జివివి.సత్యనారాయణ అధ్యక్షతన స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం బుధవారం నిర్వహించారు ముసాయిదా ఓటర్ జాబితా విడుదల అనంతరం కొత్తగా ఓటర్ల సంబంధించి సంఖ్యను అందించాలి .. సమస్యాత్మక బూత్‌లవద్ద పోలీసులు సిబ్బందిని పెంచాలని, పోలింగ్ బూత్‌ల వద్ద విద్యుత్ సదుపాయం పరిశీలించాలని, వికలాంగులకు వృద్ధులు ఓటింగ్కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, 23 సంవత్సరాలు దాటిన వారు ఓటుకు చేసిన దరఖాస్తులను పరిశీలించాలని రాజకీయ పార్టీల నాయకులు కోరారు. ఈ సమావేశంలో టిడిపి తరపున ముత్యాల బాబ్జి, బిజెపి తరపున పాలూరు సత్యానందం, కాంగ్రెస్ తరపున పల్లె హరిశ్చంద్ర ప్రసాద్, బిఎస్‌పి తరపున సాకా రాజారావు, జనసేన పార్టీ తరపున కంఠంశెట్టి చంటి, సిపిఐ తరపున కె.నరసింహమూర్తి, కాండ్రేగుల నరసింహం, పల్లి ఏసు పాల్గొన్నారు.

## యానాం వార్తలు

మీడియాతో మాట్లాడుతున్న ఎస్‌పి రఘునాయిగం

### యానాం ప్రజల సహకారం మరవలేను

ప్రజాశక్తి - యానాం

యానాం ప్రజలు అందించిన సహకారాన్ని ఎన్నడూ మరువలేనని పుదుచ్చేరికి బదిలీపై వెళ్తున్న ఎస్‌పి రఘునాయిగం అన్నారు. స్థానిక ఎస్‌పి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యానాం ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నేటి వరకూ నియోజకవర్గంలో శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా ప్రజలు ఎంతగానో సహకరించారని అన్నారు. యానాం ప్రాంతం, ప్రజలు తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చేలా సహాయ, సహకారాలు అందించారని సంతోషం వ్యక్తం చేశారు. తన విధి నిర్వహణలో సంపూర్ణ సహకారం అందించిన రాజకీయ నాయకులు, ప్రజలు, పోలీసు అధికారులు, సిబ్బంది, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సిఎం ఎంతో మాట్లాడుతున్న ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు

### సిఎంను కలిసిన డైలీ రేటెడ్ ఉద్యోగులు

ప్రజాశక్తి - యానాం

యానాంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో డైలీ రేటెడ్ ఎంప్లాయిస్‌గా పని చేస్తున్న సిబ్బంది ముఖ్యమంత్రి రంగస్వామిని పుదుచ్చేరి ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు అధ్వర్యంలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల్లో ఉన్న హౌస్ కీపింగ్, వాచ్‌మెన్ పోస్టులను వెంటనే పర్మినెంట్ చేయాలని కోరినట్లు తెలిపారు. సిఎం సానుకూలంగా స్పందించారని త్వరలో పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపి అండ్ ఎఆర్ సెక్రటరీ కేశవన్, పుదుచ్చేరి ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు సెల్వం, రాజేంద్రన్, మురుగవేల్, ఆనంద రాజన్, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు ఘనత జగన్‌దే

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న పిల్లి సూర్య ప్రకాష్

ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్ అన్నారు. ఆయన బుధవారం రామచంద్రపురం మండలంలోని వెల్ల గ్రామంలో ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఇళ్ల స్థలాలు, ఇల్లు మంజూరు చేసిన ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేదన్నారు. అనంతరం ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంబటి భవాని, సర్పంచ్ వీరబాబు, మాజీ సర్పంచ్ వట్టికూటి ఏసుబాబు, మాజీ ఎంపిటిసి తోట వీరభద్ర రావు, నాయకులు పాముల సురేష్, పోలినాటి వరప్రసాద్, పంతగడ ప్రసాద్, మాజీ జెడ్‌పిటిసి ఇంత సంతోషం, సెక్రటరీ రాయుడు మోహన్, కన్వీనర్ గుత్తుల రాంప్రసాద్ పాల్గొన్నారు.

### ప్రముఖ న్యాయవాది రాధాకృష్ణ మృతి

**అమలాపురం :** ప్రముఖ న్యాయవాది పినిపే రాధాకృష్ణ (62) బుధవారం కిమ్స్ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. రాధాకృష్ణ ఇటీవల భట్నవిల్లి జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. అప్పటి నుంచి అమలాపురం కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం తెల్లరుజామున తుదిశ్వాస విడిచారు. రాధాకృష్ణకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన మరణానికి న్యాయవాదుల గుమస్తా సంఘం సభ్యులు, తాత కామేశ్వర శర్మ, మరువాడ కామేశ్వర శర్మ, బొంతు రామ్మోహన్ రావు, అరిగెల సత్తిరాజు, నేల వెర్రియ్య తదితరులు సంతాపం తెలిపారు.

**NOTICE**

Under the instructions from my Client Bank of Baroda, Main branch, Rajahmundry repr esented by its chief Manger **PALLA SAI SAGAR,** S/o. Vasudevarao, The general Public are hereby Informed as follows:

That my client's branch was shifted from D.No. 31-1-40, Ajantha Hotel Building, Main Road Rajahmundry to the p. resent premises bearing D.No. 6-1-8, Pushkar Ghat, Rajahmundry on **23.12.2022.** that thereafter, it is noticed by my client that the original of Doc No. **6289 of 2001** dated **07-12-2001** of the office District registrar, Rajahmundry executed by Jatla_Bhimaraju in favour of **DONTHAMSETTI KIRAN KUMAR** and Original of Doc **6288 of 2001** dated **07.12.2001** of the office of District Registrar, Rajahmundry executed by **Jatla Bhimaraju** in favour of **Mavuri Malleswari** were lost during transit.

That the General public at large is hereby informed that if anyone finds the original documents as aforesaid, they are hereby requested to return the same to my client.

**MYLAVARAPU SRIKANTH**
Rajahmundry Advocate
06-02-2024 Rajahmundry-533104

## ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం

ప్రజాశక్తి-మండపేట

శిబిరంలో సేవలందిస్తున్న వైద్యులు

పట్టణ ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించాలని లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిందని మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. బుధవారం స్థానిక 16వ వార్డులోని వాసవి కన్యకాపరమేశ్వరి ఫంక్షన్ హాల్లో 14, 16, 17 వార్డుల్లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఆమె మాట్లాడారు. ప్రజలందరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య పరీక్షలు చేయించుకున్న ప్రజలకు డాక్టర్ సూచనల మేరకు మందులను కిట్లు రూపంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ టి.కనకరాజు, శెట్టి కల్యాణి, శెట్టి నాగేశ్వరరావు, మెండు నాగు పాల్గొన్నారు.

**In the Court of the I Additional Junior Civil Judge, Tanuku**
**E.P. 42/2019, O.S. 348/2018**

*Between:*
**DHR:** Raghamanda Srinu
**JDR:** Ryali Rama Krishna

**DHR తరపున చేసిన వేలం ప్రకటన**

యిందుమూలముగా యావన్మందికి పై కోర్టు వారి ఆదేశం తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు ఆస్తిని **ది. 26-2-2024న ఉదయం గం॥ 10.30 ని॥లకు** గౌరవనీయులైన I Additional Junior Civil Judge, Tanuku వారి కోర్టు నందు బహిరంగ వేలము వేయబడును. కావున ఆసక్తి గలవారు పై తేదీన పై కోర్టు వారి షరతుల ప్రకారం వేలంలో పాల్గొనవచ్చునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

**షెడ్యూలు:** పశ్చిమగోదావరి జిల్లా, సజ్జాపురం సబ్ రిజిస్ట్రీలో చేరిన ఉండ్రాజవరం మండలం, వడ్లూరు గ్రామపంచాయతీ ఏరియాలో వడ్లూరు గ్రామం తాలూకా రి.స. నెం. 245/3రు దాఖలా స్థలమున్నూ, యిందులోని డోరు నెం. 2-92 రు గల పెంకుటి యిల్లున్నూ, రేకుల షెడ్డున్నూ, ఆర్.సి.సి. బాత్‌రూమ్ వగైరాలకు ప్రతుల వారి వివరం.

***1వ ప్రతి:***
**తూర్పు:** 3వ ప్రతి ఉమ్మడి మార్గం అ. 24.8లు. **పడమర:** మరువాడ సుభారమేష్ వగైరాల సందు స్థలం అ. 24.8 లు. **ఉత్తరం:** 2వ ప్రతి అ. 24.9లు. **దక్షిణం:** పంచాయతి రోడ్డు అ. 24.9లు. *యీ హద్దులు మధ్య చ॥గ॥ 67.81 లు స్థలమున్నూ.*

***2వ ప్రతి:***
**తూర్పు:** కావలిపురపు బంగారయ్య గారి స్థలం అ. 42లు. **పడమర:** గొర్రెల సన్యాసిరావు, గొర్రెల సింహాచలం గార్ల స్థలం అ. 43.8లు. **ఉత్తరం:** పెన్మెత్స వెంకట సూర్యనారాయణరాజు గారి స్థలం అ. 33.3లు. **దక్షిణం:** 1, 3 ప్రతులు అ. 32.8లు. *యీ హద్దుల మధ్య చ॥గ॥ 157లు స్థలమున్నూ.*

***3వ ప్రతి:*** ఉమ్మడి సందు మార్గమునకు
**తూర్పు:** కావలిపురపు వీరన్న స్థలం అ. 24.8లు. **పడమర:** 1వ ప్రతి అ. 24.8లు. **ఉత్తరం:** 2వ ప్రతి అ. 7.6లు. **దక్షిణం:** పంచాయతి రోడ్డు అ. 7.6లు.
*యీ హద్దుల మధ్య చ॥గ॥ 20.55 లులో 1/3వ వంతు అనిర్దిష్టపు జాయింటు హక్కు గల చ॥గ॥ 6.85లు స్థలమున్నూ.*

*వెరశి మూడు ప్రతుల తాలూకు మొత్తం చ॥గ॥ 231.66లు స్థలమున్నూ, యిందులోని పెంకుటి యిల్లు, రేకుల షెడ్డు, ఆర్.సి.సి. బాత్‌రూమున్నూ, సమస్త యీజుమెంటు హక్కులతో.*

***DHR Value: Rs. 9,00,000/-***
***Amina Value: Rs. 13,50,000/-***
***Market Value: Rs. 11,34,118/-***
***JDR Value: Not known***

**M.SATYANARAYANA CHARI**
Advocate, Tanuku
Cell: 9493480640

## ఎలకల నిర్మూలనతో దిగుబడులు

**జిల్లాలో పలుచోట్ల బుధవారం వ్యవసాయ అధికారులు ఎలుకన నిర్మూలన మందు పంపిణీ చేశారు.**

ప్రజాశక్తి-యంత్రాంగం

**మండపేట** సామూహిక ఎలకల నిర్మూలనతోనే దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి కె.ప్రభాకర్ అన్నారు. రాయవరం మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల పరిధిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సామూహిక ఎలుకలు నివారణ కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు. ఎంపిపి వెంకటరమణతో రైతులకు ఎలుకల మందు పంపిణీ చేశారు. **మామిడికుదురు** మండల వ్యవసాయాధికారి బి.మృదుల అన్నారు. మండలంలో అన్ని రైతు భరోసా కేంద్రాల వద్దా ఎలుకల నివారణ మందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పినిసెట్టి నాగబాబు, నైనాల బ్రహ్మాజీ, కంచి విశ్వనాథం, విఎఎ పి.శ్రీలక్ష్మి పాల్గొన్నారు. **ఆలమూరు** ఎలుకల నివారణ కార్యక్రమాన్ని రైతులంతా సమిష్టిగా చేపట్టినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని సర్పంచ్ గుణ్ణం రాంబాబు అన్నారు. మండలంలోని గుమ్మిలేరులో రైతులకు ఎలుకల నివారణ మందును ఆయన పంపిణీ చేశారు. **రామచంద్రపురం** కుందురులో ఎంపిపి పంపన నాగమణి సుబ్బారావు, సర్పంచ్ పంపన సత్యానందం, శివలలో వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఇళ్ల సూర్య నారాయణ, సర్పంచ్ సాయిబాబు, మండల వ్యవసాయ అధికారి బి.రవి, పాణింగిపల్లిలో సొసైటీ ఛైర్మన్ వైట్ల అచ్యుతరామ ప్రసాద్, ఎంపిటిసి నీతిపూడి మధుబాల వెంకట్రావు, పామర్రు, కుడుపూరు, సత్యవాడలో సర్పంచులు మందు పంపిణీ చేశారు. **అంబాజీపేట** ఆర్‌బికెల వద్ద రైతులకు ఎలుకల సామూహిక నిర్మూలనపై అవగాహన కల్పించినట్టు వ్యవసాయ శాఖాధికారి సిహెచ్ డి.విజయకుమార్ తెలిపారు. ఇరుసుమండ ఆర్‌బికె వద్ద ఆయన మాట్లాడారు. వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ దూనబోయిన రాంబాబు, సొసైటీ ఛైర్మన్ సత్యానందం, ఎఇఒ దుర్గారావు, విఎఎ కె.దుర్గ, రైతులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** వెదురుమూడి రైతు భరోసా కేంద్రం వద్ద డిడిఎ వెంకటేశ్వరరావు, ఎడిఎ కె.నాగేశ్వరరావు, పాల్గొని మాట్లాడారు. **ముమ్మిడివరం** ముమ్మిడివరం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎంవి.రామారావు సూచించారు. క్రొవ్వాని రేవు గ్రామంలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం చేపట్టారు. వ్యవసాయ అధికారి ఎస్ ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** వ్యవసాయ అధికారి జి.కుమార్ బాబు గోపవరం ఆర్‌బికెలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిటిసి సభ్యుడు కొంకి ఏడుకొండలు, రైతులు పెమ్మిరెడ్డి సత్యనారాయణ, అయినవిల్లి వీరరాఘవులు, శింగంశెట్టి సతీష్ పాల్గొన్నారు.

ఆలమూరులో..

మామిడికుదురులో..

అంబాజీపేటలో..

**దస్తావేజులు పోయినవి**

బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామానికి చెందిన కోడూరి నాగలక్ష్మి W/o కోడూరి శ్రీనివాసరావుకు చెందిన బిక్కవోలు పంచాయతీ పరిధిలోని గ్రామా రెవెన్యూ తాలూకా సర్వే నెంబరు 348/3 డోర్ నెంబరు 11-10, 94 1/2 1/2 (471/4) ఖాళీ స్థలానికి సంబంధించిన దస్తావేజు నెంబరు 231/2004 ఒరిజినల్ దస్తావేజు బిక్కవోలు ఆంధ్రాబ్యాంక్ వీధిలో ఉన్న మా ఇంటి నుంచి ఆంజనేయ స్వామి గుడి వద్ద నుంచి వెళుతుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన ఎడల ఈ కింది అడ్రస్‌కు తెలియపరచగలరు.

**కోడూరి నాగలక్ష్మి** W/o కోడూరి శ్రీనివాసరావు,
బిక్కవోలు, బిక్కవోలు మండలం,
సెల్ 8008457457

**తుని పురపాలక సంఘం**
**“ఇ” ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు**

**ఆర్‌ఒసి నెం.388/2017/ఇ1** **తేది:07-02-2024**

తుని పురపాలక సంఘము నందు సాధారణ నిధుల నుండి 18 పనులు చేపట్టి పూర్తి చేయుటకు “ఇ” ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారంపై టెండరు ఆహ్వానించడమైనది. సదరు టెండరుకు సంబంధించిన ఇతర వివరములు ది.09/02/2024 ఉదయం 11.00 నుండి WWW.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.

**సంప్రదించవలసిన చిరునామా:** కమిషనరు, తుని మున్సిపాలిటీ ఫోన్ నెం: 9849905806, 9849919375, 08854-253506 e-mail:tunimunicipality@gmail.com

**సం/-ఎ.వెంకటరావు,**
**కమిషనరు, తుని పురపాలకసంఘం.**